



# నవభూమి

## తెలంగాణ అనుబంధం

20 ఫిబ్రవరి,2025 గురువారం పేజీలు:4

www.epaper.navabhoomi.in


# అధికారంలోకి వస్తామని కేసీఆర్ పగటికలలు కంటున్నారు

- కేసీఆర్ ఒక సీజనల్ పొలిటీషియన్
- 14 నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్న వ్యక్తికి అభివృద్ధి ఎలా కనబడుతుంది
- రెవెన్యూ ,హౌసింగ్ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి19, నవభూమి ప్రతినిధి-** ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరిందన్నట్లు ఫాంహౌస్ దాటని దొరవారు అధికారంపై పగటికలలు కంటున్నారని రెవెన్యూ , హౌసింగ్ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఎద్దేవా చేశారు. అధికారం కోల్పోగానే తనకు పదేళ్లు అధికారం కట్టబెట్టిన ప్రజలను మరిచి అజ్ఞాతంలోకి వెళ్లిన కేసీఆర్ కి, 14 నెలలుగా కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అభివృద్ధి ఏ విధంగా కనబడుతుంది. కేసీఆర్ ఒక సీజనల్ పొలిటీషియన్ , ఎన్నికలప్పుడు మాత్రమే ఆయనకు ప్రజలు గుర్తుకొస్తారు. 14 నెలల నుంచి ఫాంహౌస్ దాటని ఆయన స్థానిక ఎన్నికలు వస్తున్నాయని ప్రజల్లోకి వచ్చే ప్రయత్నం చేస్తున్నారని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. మేడిగడ్డ కుంగినప్పుడు గాని, రాష్ట్రంలో భారీ వర్షాలు, వరదలు వచ్చినప్పుడు గాని ఆయనకు ప్రజలు గుర్తుకురాలేదు. శాసనసభలో కీలకమైన తీర్మానాలు, కులగణన, ఎస్సీవర్గీకరణ, భూభారతి బిల్లు, తెలంగాణ ఏర్పాటులో కీలక భూమిక పోషించిన మన్మోహన్ సింగ్ సంతాప తీర్మానానికి కూడా కేసీఆర్ హాజరుకాలేదు. తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణకు సైతం గైర్హాజరయ్యారు. తెలంగాణ ప్రజలు కష్టపడి కేసీఆర్‌ను ప్రతిపక్షంలో కూర్చోబెడితే, ఆయన ఏనాడు ప్రజాతీర్పును గౌరవించలేదు. అసెంబ్లీ వైపు కన్నెత్తి చూడలేదు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షనేత అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలను ప్రస్తావించాలి. కానీ కేసీఆర్ తాను ప్రజలు జవాబుదారీగా లేనట్లుగా ప్రవర్తిస్తున్నారు. ఆయన అసెంబ్లీకి వస్తే ఆయన పదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ఏవిధంగా తిరోగమనదిశలోకి తీసుకెళ్లారు, పదేళ్లలో ఆయన చేసిన నిర్వాకాలను తప్పులను ఒక్కొక్కటిగా సరిచేసుకుంటూ 14 నెలల్లో తాము సాధించిన అభివృద్ధిని సవివరంగా కేసీఆర్ ముందుంచుతాం. కాంగ్రెస్ భవిష్యత్ గురించి కాకుండా ముందుగా కేసీఆర్ తన భవిష్యత్తు, తన పార్టీ భవిష్యత్తు గురించి ఆలోచిస్తే బాగుంటుంది. కేసీఆర్ భవిష్యత్తుపై గత పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. పార్లమెంటు తీర్పే భవిష్యత్తులో ఉంటుంది. విపరీతమైన అప్పులు చేసి నెత్తినమీద మిత్తిల భారం పెట్టిపోయారు . పదేళ్లలో కేసీఆర్ చేసిన అప్పులకు తెలంగాణ సమాజం ఆయనను ఎన్నటికీ క్షమించదు. నువ్వు వద్దు, నీ పాలన వద్దూ మహాప్రభో అని తెలంగాణ ప్రజలు వదిలించుకున్నా ఇంకా వదిలేది లేదన్నట్లుగా కేసీఆర్ వ్యవహారం ఉంది

# వీలైనంత త్వరగా అమలులోకి భూభారతి

- భూమిని నమ్ముకున్న కష్టజీవులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం
- రెవెన్యూ ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 19, నవభూమి ప్రతినిధి-** వీలైనంత త్వరగా భూభారతి చట్టాన్ని అమలులోకి తీసుకువస్తామని రెవెన్యూ ,హౌసింగ్ ,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. క్షుణ్ణంగా , సమగ్రంగా పరిశీలించి చిన్న చిన్న పొరపాట్లకు తావులేకుండా డ్రాఫ్ట్ భూభారతి విధివిధానాలను తయారు చేయాలని అధికారులకు సూచించారు. భూభారతి చట్టానికి సంబంధించి విధి విధానాల రూపొందించడంపై ఎం. సీ. హెచ్. ఆర్. డి. లో కలెక్టర్లు , ఇతర ఉన్నతాధికారులతో రెండు రోజులపాటు నిర్వహిస్తున్న వర్క్ షాప్ లో రెండవ రోజు బుధవారం నాడు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ భూమి మనిషి జీవనాధారం. అది కేవలం ఆస్తి మాత్రమే కాదు, రైతుల ఉపాధి, జీవితానికే పునాది అని రెవెన్యూ,హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తెలంగాణలో భూమికి సంబంధించి అనేక సమస్యలు వున్నా, గత ప్రభుత్వ నిర్వాకం వల్ల వాటికి సరైన పరిష్కారం దొరకలేదు. గతంలో తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల సమస్యలు మరింత తీవ్రమయ్యాయి. రైతులు తమ భూములను కోల్పోవాల్సి వచ్చింది. తొందరపాటు నిర్ణయాలతో రెవెన్యూ వ్యవస్థను భ్రష్టు పట్టించింది. సామాన్యులకు రెవెన్యూ సేవలను దూరం చేసింది. ఈ పరిస్థితికి పరిష్కారంగా, తెలంగాణ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకువచ్చింది. ఈ చట్టం రైతుల భూములకు భద్రత కల్పించడంతో పాటు, భూ రికార్డులను కచ్చితంగా పరిరక్షించడానికి రూపొందించబడింది. సామాన్యులకు రెవెన్యూ సేవలు అందుబాటులోకి తేవడం , ప్రభుత్వ ఆస్తులు, భూములను పరిరక్షించడం ప్రధాన బాధ్యతగా తమ ప్రభుత్వం పనిచేస్తుంది. వీటిని దృష్టిలో పెట్టుకొని నిర్ణయాలు తీసుకోవాలని అధికారులకు మంత్రిగారు సూచించారు. భూమిని నమ్ముకుని బతికే కష్టజీవులను ఈ ప్రభుత్వం కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు రైతుకు భూమికి సంబంధించిఏ కష్టం వచ్చినా రెవిన్యూ కార్యాలయాలలో పరిష్కారం లభించేలా విధి విధానాలను తయారు చేస్తామన్నారు సమావేశంలో రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిట్టల్, భూ చట్టాల నిపుణుడు సునీల్, సిసిఎల్ఏ పీడీ , సిఎం ఆర్ వో మకరంద్. సిసిఎల్ఎ సహాయ కార్యదర్శి లచ్చిరెడ్డి, పలు జిల్లాల కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు

# ప్లాట్‌లు కొన్న పేదలకు శుభవార్త

- రాష్ట్ర వ్యాప్తంగా గడిచిన 4 సంవత్సరాల నుండి రిజిస్ట్రేషన్ కాని ప్లాట్‌లు కొన్న పేదలకు శుభవార్త
- మార్చి 31 వరకు గడువు విధించిన ప్రభుత్వం




**హైదరాబాద్, ఫిబ్రవరి 19, నవభూమి ప్రతినిధి-** సుదీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఎల్ఆర్ఎస్ (భూ క్రమబద్ధీకరణ పథకం) అమలులో వేగం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ పథకం అమలు ప్రగతిపై బుధవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుదిల్ల శ్రీధర్ బాబులు పాల్గొన్నారు. ఎల్ఆర్ఎస్ పథకం అమలులో వేగం పెంచే కార్యక్రమంలో భాగంగా 25 శాతం రాయితీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. ప్లాట్ కొనుగోలుదారులకు ఈ రాయితీని మార్చి 31 వరకు వెసులుబాటు కల్పించింది. దీంతో పాటు వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్టర్ చేసుకోని వారికి, లే అవుట్లో పెద్ద సంఖ్యలో విక్రయం కాకుండా ఉన్న ప్లాట్ల రెగ్యులరైజేషన్కు పలు వెసులుబాట్లు కల్పిస్తూ మంత్రులు నిర్ణయం తీసుకున్నారు. ఒక లేఅవుట్లో 10 శాతం ప్లాట్లు రిజిస్టర్ అయి ఉండి మిగిలిపోయిన 90 శాతం ప్లాట్ లకు ఎల్ఆర్ఎస్ పథకంలో రెగ్యులరైజేషన్కు అవకాశం కల్పించారు. వీరు కూడా మార్చి 31 వరకు 25 శాతం రాయితీ పొందే అవకాశం కల్పించాలని నిర్ణయించారు. ప్లాట్లు కొనుగోలు చేసి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ కలిగిన వారికి కూడా 31 లోగా ఎల్ఆర్ఎస్ చేసుకుంటే 25 శాతం రాయితీ కల్పిస్తూ మంత్రులు నిర్ణయం తీసుకున్నారు. పేద ప్రజలు, గత నాలుగు సంవత్సరాల నుంచి ఎల్ఆర్ఎస్ దర ఖాస్తుల పరిష్కారం గురించి ఎదురు చూస్తున్నారు. పేదల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని నద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రులు విజ్ఞప్తి చేశారు. ఈ పథకాన్ని రోజువారీగా సమీక్షించి నిర్ణయించారు. ఎల్ఆర్ఎస్ అమలులో భాగంగా పలు వెసలుబాట్లు కల్పిస్తున్న నేపథ్యంలో నిషేధిత జాబితాలో ఉన్న భూముల విషయంలో మాత్రం జాగ్రత్తగా ఉండాలని, వీటి విషయంలో కఠినంగా వ్యవహరించాలని మంత్రులు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సామాన్య ప్రజలు ఇబ్బంది పడకుండా ఎల్ఆర్ఎస్ పథకాన్ని సులభతరం చేయాలన్న ప్రభుత్వ ఆలోచనకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ఎల్ఆర్ఎస్ కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగకుండా ఎల్ఆర్ఎస్ రెగ్యులరైజేషన్ కోసం సంబంధించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల వద్దనే చెల్లింపులు చేసి ప్లాట్ల రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, పురపాలక పట్టణ అభివృద్ధి ప్రిన్సిపల్ సెక్రెటరీ దాన కిషోర్, రెవిన్యూ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ మిట్టల్, పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ జయేష్ రంజన్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి, హౌసింగ్ మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల అభివృద్ధి గురించి చర్చ

**హైదరాబాద్ ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** బంజారా జాతి అభివృద్ధి గురించి హైదరాబాద్ తాజ్ మహల్ హోటల్ లో బుధవారం పలువురు బంజారా పెద్దలు చర్చించారు. మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, మాజీ ఎంపీ రవీందర్ నాయక్, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మాలోత్ కిషన్ లాల్ రాజ్ పుత్ లు బంజారాల అభివృద్ధి గురించి పలు విషయాలను చర్చించారు. బంజారాల సమస్యలపై త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి చర్చించాలని నిర్ణయించారు. ఈ చర్చలో హైకోర్టు న్యాయవాదులు, పలువురు బంజారాల నాయకులు కూడా ఉన్నారు. కాంగ్రెస్ గూటికి రవీందర్ నాయక్?: కాగా మాజీ ఎంపీ ఒకనాటి బిఆర్ఎస్, ప్రస్తుత బిజెపి పార్టీ లో ఉన్న రవీందర్ నాయక్ కాంగ్రెస్ పార్టీ లో చేరనున్నట్లు తెలిసింది



# కుర్తివాడలో శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ



**పాపన్నపేట- నవభూమి:** సనాతన ధర్మ పరిరక్షకుడు, హిందూ సామ్రాట్ శ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ చేసి వేడుకలు పాపన్నపేట మండల పరిధిలోని కుర్తివాడలో బుధవారం వైభవంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా కుర్తివాడ గ్రామ మెయిన్ రోడ్డు వద్ద ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని కొండాపూర్ సంగ్రామ్ మహారాజ్ అట్టహాసంగా ఆవిష్కరించారు. సాయంత్రం పూట జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమం విద్యుత్ దీపాలు, టపాకాయలు, కరతాళ ధ్వనులతో మారు మ్రోగింది. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి సైతం అనేక మంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంగ్రామ్ మహారాజ్ మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో శివాజీ మహారాజ్ యొక్క పాత్రను వివరించారు. సనాతన ధర్మ పరిరక్షణకు శివాజీ చేసిన కృషిని కొనియాడారు. ప్రతి ఒక్కరూ దైవభక్తిని, దేశభక్తిని కలిగి ఉండాలని, సనాతన ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై ఉండాలన్నారు. భారత సంస్కృతిని, సంస్కృతి గొప్పదనాన్ని కాపాడుతూ రేపటి తరానికి అందించాలని యువతకు సూచించారు. అంతకుముందు ఇంతకుముందు దేవదర్ మహారాజు (కీని, బిచ్కుంద) జయంతి ఉత్సవాలలో పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఇరువురు మహారాజులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అంతకుముందు ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం, బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పురోహితులు వెంకట రమేష్ శర్మ, ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# చత్రపతి శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

### జిల్లా వికారాబాద్ కోఆర్డినేటర్ వడ్ల నందు, ఓబిసి మోర్చా మండల్ వైస్ ప్రెసిడెంట్ మహేందర్



**మోమిన్ పేట ఫిబ్రవరి 19(నవభూమి ప్రతినిధి)-** చత్రపతి శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ పైనుంచి ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బిజెపి జిల్లా కోఆర్డినేటర్ వడ్ల నందు పేర్కొన్నారు బుధవారం మండల పరిధిలోని మోరంగపల్లి గ్రామంలో చత్రపతి శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోమిన్ పేట మండలంలోని గ్రామ గ్రామాల్లో శివాజీ విగ్రహాలు ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని ఆయన అన్నారు మొగలుల సామ్రాజ్యాన్ని కూలగొట్టిన మహనీయుడు చత్రపతి శివాజీ అన్నారు యువత ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లి ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు ఈ కార్యక్రమంలో ఓబిసి మండల మోర్చా వైస్ ప్రెసిడెంట్ మహేందర్ నరసింహారెడ్డి, మాజీ బిజెపి అధ్యక్షులు భుజంగ రెడ్డి, ఆర్ కరుణాకర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ లీగల్ కన్వీనర్ వెలిచాల రమేష్, బి మల్లేశం, హౌసలి రాములు, నరహరి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# ఎస్‌జిటి ఉపాధ్యాయుడిగా ఎంపికైన దయ్యపు మురళిని సన్మానించిన, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య పార్టీ నాయకులు







**వీపనగండ్ల ఫిబ్రవరి 24 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రానికి గతంలో 2008 డీఎస్సీలో గత ప్రభుత్వ తప్పిదం వలన మెరిట్ జాబితా నుండి ఉద్యోగాన్ని కోల్పోయిన దయ్యపు మురళి,గత 15 సం"గా న్యాయపోరాటం చేస్తున్న అభ్యర్థులకు గత అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలో ఇచ్చిన మాట ప్రకారం హైకోర్టు ఆదేశాల మేరకు ఎస్ జి టి ఉపాధ్యాయునిగా ఎంపిక కావడంతో,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదాల బీరయ్య,గ్రామ పార్టీ అధ్యక్షుడు నక్క విష్ణు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాము రాజశేఖర్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఎస్ రవీందర్ రెడ్డి,బసవరాజ్ గౌడ్ ,ముదిగొండ గోపి,కావలి మహేష్ యాదయ్య,బత్తుల గంగులు సంగ్యం వెంకటయ్య,మధుగని బాలపీరు,వీరబాబు,సహదేవుడు, తోలు రాముడు, పాల్గొన్నారు

# చత్రపతి శివాజీ విగ్రహాన్ని నెలకొల్పాలి



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి-నవభూమి-** మంచిర్యాల పట్టణంలో చత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాన్ని నెలకొల్పాలని బీసీ సమాజ్ మంచిర్యాల కార్పొరేషన్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. బుధవారం చత్రపతి శివాజీ జయంతిని బిసి సమాజ్ కమిటీ ఆధ్వర్యంలో బిసి సమాజ్ కార్యలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీసీ సమాజ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నరెడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బహుజన రాజు చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని మంచిర్యాల జిల్లా హెడ్ క్వార్టర్ అయినటువంటి మంచిర్యాల పట్టణంలో నెలకొల్పుటకు అనుమతించాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ ఏ విధంగా నైతే హిందూ రాజ్యాస్థాపనకై పోరాటం చేశారో అదేవిధంగా వారి స్ఫూర్తితోనే బీసీ రాజ్యాధికార స్థాపనకు బీసీ సమాజ్ యావత్ బిసి సమాజాన్ని ఏకం చేసి బిసి రాజ్యాధికారం దిశగా పోరాటాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సమాజ్ సీనియర్ నాయకులు బొలిశెట్టి లక్ష్మణ్, బియ్యాల సత్తయ్య, పోరండ్ల శ్రీనివాస్, సల్ల విజయ్ కుమార్, జక్కం రవీందర్, గుమ్మల సుదర్శన్, బిరుదు రాజు, శ్రీధర్ రాజు,వెన్నంపల్లి మురళి, గుండ్ల లక్ష్మణ్, బీసీ సమాజ్ మహిళా నాయకురాలు ఆకుతోట పద్మాదేవి, వీణవంక నాగలక్ష్మి, చెన్నూరు ఉమాదేవి పాల్గొన్నారు

# ఎస్‌జిటి ఉపాధ్యాయునిగా దయ్యపు మురళి నియామకం: ఘనంగా సన్మానించిన మండల సిపిఎం పార్టీ నాయకులు



**వీపనగండ్ల ఫిబ్రవరి 20 నవభూమి-** వీపనగండ్ల సిపిఎం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం డి.మురళి 2008 డీఎస్సీలో గత ప్రభుత్వాల తప్పిదం మెరిట్ జాబితా నుండి ఉద్యోగాన్ని కోల్పోయారు. గత 15 సం"గా న్యాయ పోరాటం చేస్తున్న అభ్యర్థులకు గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీలు 2008 డీఎస్సీ అభ్యర్థులకు న్యాయం చేస్తానని ఇచ్చి నా మాట ప్రకారం హైకోర్టు ఆదేశాల మేరకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ కౌన్సిలింగ్ లో డి.మురళి ఎస్ జిటి కాంటాక్ట్ ఉపాధ్యాయునిగా తూముకుంట ప్రాథమిక పాఠశాలకు నియమించారు. ఈ సందర్భంగా సిపిఎం వీపనగండ్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ జి టి గా నియామకమైన డి.మురళీని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, మండల నాయకులు సిహెచ్ వెంకటయ్య, ఆశన్న, ఈశ్వర్, నిరంజన్, వెంకటేశ్వర్లు గౌడ్, సీనియర్ నాయకులు నల్లపోతుల బాలస్వామి, రాముడు,రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోతున్న పంట పొలాలు కాపాడాలి


**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 19 :** కట్లేరు ప్రాజెక్టు కింద వేలాది ఎకరాల మొక్కజొన్న వరి పంట పొలాలు నీళ్లు లేక ఎండి పోతున్నాయని సాగర్ జలాలను వెంటనే విడుదల చేసి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మండల పరిధిలోని మామునూరు గ్రామంలో నీళ్లు లేక ఎండిపోతున్న మొక్కజొన్న,మాగాణి పంట పొలాలను సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో బుధవారం పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్లేరు ప్రాజెక్టు ఆయకట్టు కింద సుమారు 6000 ఎకరాల పొలాలు రైతులు సాగు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని ప్రాజెక్టులో నీళ్లు లేక పొలాలు నెర్రలు బారి ఎండి పోతున్నాయని రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని లంకా సాగర్ ద్వారా కట్లేరుకు నీళ్లు వదిలి పంట పొలాలను రైతులను కాపాడాలని డిమాండ్ చేశారు.ప్రాజెక్టులో పేరుకు పోయిన చెత్త,కలుపు మొక్కలనుతొలగించి నీటి సామర్థ్యాన్ని పెంచేందుకు స్థిరీకరించాలని అన్నారు.నాగార్జునసాగర్ జలాలను విడుదల చేసి పంట పొలాలను కాపాడా లని రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నట్టు తెలిపారు.ఇరిగేషన్ శాఖ అధికారులు రైతాంగ సమస్యలను పట్టించుకోకుండా మొద్దు నిద్ర పోతున్నారని విమర్శించారు. అధికారులు ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయి లో పరిశీలించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## నేడు మండల కేంద్రానికి మంత్రి జూపల్లి కృష్ణారావు రాక, పలు అభివృద్ధి పనులు శంకుస్థాపన



**వీపనగండ్ల, ఫిబ్రవరి 20 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రానికి నేడు తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు వస్తున్నారని కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు తెలిపారు. మండల కేంద్రంలోని 50 లక్షల రూపాయలతో ఇటీవల సామాజిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రజల ఆరోగ్య అత్యవసరం కోసం కేటాయించిన అంబులెన్స్ , కస్తూర్బా పాఠశాలలో క్రీడా ప్రాంగణాన్ని, సాంస్కృతిక కార్యక్రమం కోసం నిర్మించిన స్టేజి ని, మండల కేంద్రానికి అనుసంధానంగా నిర్మిస్తున్న బిటి రహదారుల నిర్మాణాల పనులను, మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో నిర్మించనున్న డ్రైనేజీ కాలువల పనులను ప్రారంభిస్తారని తెలిపారు. గోదల బీరయ్య యాదవ్, రవీందర్ రెడ్డి, గోపి, కావలి మహేష్ తదితరులు తెలిపారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పాఠశాల శుభ్రం చేయాలని శిక్ష



**రామకృష్ణాపూర్- నవభూమి-** మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డ ఏడుగురికి మంచిర్యాల కోర్ట్ జడ్జి ప్రభుత్వ పాఠశాల శుభ్రం చేయాలని శిక్ష విధించారు. పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపన వివరాల ప్రకారం ఇటీవల పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ రాజశేఖర్ ఆద్వర్యంలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడిన ఏడుగురిని సోమవారం కోర్టులో హాజరు పరచగా ఫస్ట్ క్లాస్ జ్యూడిషల్ మేజిస్ట్రేట్ ఉపనిషేద్వానీ వీరికి రెండు రోజుల పాటు మంచిర్యాల ప్రభుత్వ పాఠశాల శుభ్రం చేయాలని శిక్ష విధించారు

## బొల్లారం గ్రామంలో వ్యక్తి ఆత్మహత్య



**వీపనగండ్ల, ఫిబ్రవరి 20 నవభూమి-** వీపనగండ్ల మండల పరిధిలోని బొల్లారం గ్రామానికి చెందిన రాచాల శ్రీనివాస్ గౌడ్ వయసు 50 సంవత్సరాలు పెట్రోల్ పోసుకొని నిప్పు పట్టించుకునే ఆత్మహత్య చేసుకొని చనిపోవడం జరిగింది. స్థానిక ఎస్సై కే. రాణి వివరాల ప్రకారం రాచాల శ్రీనివాస గౌడ్ జీవనోపాధి కోసం మహబూబ్ నగర్ పట్టణంలో కుటుంబంతో ఉంటున్నారని తెలిపారు. కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురి అయిన రాచాల శ్రీనివాసగౌడ్ నిప్పంటించుకుని వ్యవసాయ పొలం దగ్గర ఆత్మహత్య చేసుకున్నారని తెలిపారు. బొల్లారం గ్రామంలో బంధువులు చనిపోయారని సమాచారంతో వచ్చిన శ్రీనివాస్ గౌడ్ తాను ఆత్మహత్య చేసుకోవడం కుటుంబ సభ్యులకు దిగ్భ్రాంతికి గురి చేసింది. శ్రీనివాస్ గౌడ్ భార్య నీరజ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై కే. రాణి తెలిపారు.

## సీసీ రోడ్లతో అభివృద్ధి వేగవంతం

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19 (నవభూమి ప్రతినిధి):** సీసీ రోడ్లతో అభివృద్ధి వేగవంతం అవుతుందని బీజేవైఎం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి అన్నారు. యాచారం మండలం నజ్జిక్ సింగారం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్లను ఆయన పరిశీలించారు.

## జిల్లా పరిషత్ కంబాలపల్లి పాఠశాలలో

# పిఎం శ్రీ పథకం కింద కెరీర్ గైడెన్స్ కార్యక్రమం





**మహబూబాబాద్ ఫిబ్రవరి 19 బుధవారం నవభూమి:** జిల్లా పరిషత్ కంబాలపల్లి పాఠశాలలో పీఎం శ్రీ పథకం లో భాగంగా విద్యార్థులకు నిపుణుల ప్రసంగం (ఎక్స్‌పర్ట్ టాక్), కెరీర్ గైడెన్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఖాసీం పాషా, వరుణ్ అయ్యప్ప నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన కల్పించడంతో పాటు, తల్లిదండ్రులు, గురువుల పట్ల గౌరవ భావం కలిగి ఉండాలని, జీవితాన్ని సానుకూల దృక్పథంతో ఎదుర్కొనాలని సూచించారు. ఈ కార్యక్రమం విద్యార్థులకు వృత్తి అభివృద్ధి మార్గదర్శకాన్ని అందించడంతో పాటు, సమాజంలో సమానత, గౌరవ భావాలను పెంపొందించడానికి దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎస్. రమేష్ బాబు, ఉపాధ్యాయులు ఎస్. విష్ణువర్ధన్, ఉప్పలయ్య, సోహెన్ బీ, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసరావు, తిరుపతి, శిభారాణి, సోమేశ్వర్, వెంకటేశ్వర్లు, కృష్ణమూర్తి, వీరభద్రం, యుంగేందర్, ఎం. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి ఎద్దడి నివారణకు

# అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- మిషన్ భగీరథ, గ్రామీణ మంచినీటి సరఫరా, పంచాయతీ రాజ్ , రెవెన్యూ నీటిపారుదల శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్ష
- గ్రామపంచాయతీ లు, మున్సిపాలిటీలలో 100% పనులు వసూలు చేయాలి
- బిల్లుల వసూలు పట్ల నిర్లక్ష్యం వస్తే కఠిన చర్యలు తప్పవు
- ఆర్డీవోలు, ప్రత్యేక అధికారులు మున్సిపల్ కమిషనర్లు బిల్ కలెక్టర్లకు సహకరించాలి





**సంగారెడ్డి బ్యూరో నవభూమి:** రానున్న వేసవికాలంలో జిల్లాలో ని మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో తాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా అవసరమైన అన్ని మరమ్మత్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు . అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మిషన్ భగీరథ, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ పంచాయతీరాజ్ రెవెన్యూ నీటిపారుదల శాఖల అధికారులతో కలెక్టర్ క్రాంతి వల్లూరు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారుల ను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. నీటి ఎద్దడి వున్న ప్రాంతంలో అద్దె బోర్లు తీసుకొని ట్యాంకర్ ఏర్పాటు చేసి అవసరమైన మంచినీటి సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని మున్సిపాలిటీలలో 100% పనులు వసూలు లక్ష్యంగా మున్సిపల్ బిల్ కలెక్టర్లు కమిషనర్లు పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు ఇందుకు ఆర్డీవోలు ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు బిల్ కలెక్టర్లకు సహకరించాలని సూచించారు. టాక్స్ చెల్లిస్తే ప్రజలకు కలిగే ప్రయోజనాలను వివరించి 100% పనులు వసూలు ఎలా మున్సిపాలిటీలలో 100% నీటి పన్ను వసూలు జిల్లాలోని పరిశ్రమలలో కూడా పనులు వసూలు చేయాలని సూచించారు . జిల్లాలో పన్నుల బకాయిలు ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు నోటీసులు జారీ చేయాలన్నారు. మున్సిపాలిటీలలో అదనపు అంతస్తుల కళాశాలభవనాల, పరిశ్రమల నిర్మాణం కోసం దరఖాస్తులను పరిశీలించి వెంటనే పన్నులు వసూలు చేసి అనుమతులు మంజూరు చేయాలని అన్నారు అధికారులకు సూచించారు. జిల్లాలోని మున్సిపాలిటీల పరిధిలో ఉన్న పార్కులకు ప్రజలు ఆరోగ్యం కొరకు, అహ్లాదమ్ కొరకు వస్తుంటారని వాటిలో అవసరమైన అన్ని రకాల పచ్చదనాన్ని పెంపొందించేలా చర్యలు చేపట్టాలని చిన్నపిల్లలకు, పెద్దలకు పార్కులలో అహ్లాదకర వాతావరణ ఉండేలా చూడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ పార్కులలో రిపేర్లు చేయాలి అధికారులకు సూచించారు. హెచ్ఎండిఏ పరిధిలో చెరువుల పరిరక్షణ ఎఫ్ ఎన్ , పీఎన్ దరఖాస్తులు పరిశీలి ంచి లి.ఎన్ఓసీలు జారీ చేసేటప్పుడు చెరువులను పరిగణలోకి తీసుకోవాలని ఇరిగేషన్ రెవెన్యూ హెచ్ఎండిఏ మున్సిపల్ అధికారులు కలిసి క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామాలు పట్టణాలలో రానున్న వేసవిలో తాగునీటి సమస్య తరతకుండా అవసరమైన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు అవసరమైన యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టాలని,మిషన్ భగీరథ కనెక్షన్లు తాగునీటి పైపులు లైన్ల మరమ్మతులు వెంటనే చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశంలో ట్రైనీ కలెక్టర్ మనోజ్ ఆర్ డి ఓ రవీందర్ రెడ్డి , పబ్లిక్ హెల్త్ అధికారి ప్రతాప్, జిల్లా ఉన్నతాధికారులు, మిషన్ భగీరథ ఇంజనీరింగ్ అధికారులు మున్సిపల్ కమిషనర్లు, తహశీల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ మాడల్ గృహానికి భూమి పూజ చేసిన అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**వీపనగండ్ల ఫిబ్రవరి 20 నవభూమి-** వీపనగండ్ల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నిర్మించే ఇందిరమ్మ మోడల్ గృహానికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి లక్ష్మప్ప ఎంపీడీవో శ్రీనివాస్ రావు భూమి పూజ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో ఇల్లు లేని వారిని గుర్తించి లబ్ధిదారులుగా ఎంపిక చేసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలను మంజూరు చేయడం జరుగుతుందని మండల ప్రత్యేక అధికారి లక్ష్మప్ప తెలిపారు. లబ్ధిదారులకు నిర్మించే ఇందిరమ్మ ఇంటిని (మోడల్ గృహాన్ని) స్థానిక ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మించి లబ్ధిదారులకు చూపించడం జరుగుతుందని, ఇందిరమ్మ ఇంటికి లబ్ధిదారులుగా అర్హులైన వారు ఇదే తరహాలో ఇంటిని నిర్మించుకోవాల్సి వస్తుందని తెలిపారు. గ్రామాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోదల బీరయ్య,మండల రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు నారాయణరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు నక్క విష్ణు, సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, చక్ర వెంకటేష్, వైయస్ వెంకటయ్య, ఎస్ రవీందర్ రెడ్డి, గోపి, మహేష్ నాయుడు,వెంకట్ రాజయ్య,బుచ్చన్న తదితరులు ఉన్నారు

# సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన 2008 డీఎస్సీ అభ్యర్థులు

**ఏనుకూరు, నవభూమి, ఫిబ్రవరి 19 :** రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ 2008 మెరిట్ అభ్యర్థులు 1382 మందికి నియామక పత్రాలను అందజేసినందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా డీఎస్సీ 2008 మెరిట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రేగళ్ల శేష సీఎం రేవంత్ రెడ్డి అభ్యర్థుల అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఖమ్మంలో 45 మందికి 35 అభ్యర్థులకు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 91 మంది అభ్యర్థులు నియామక పత్రాలు పొందినట్టు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నియామక ప్రక్రియ పూర్తి అయిందన్నారు. ఖమ్మం డిఈఓ సోమశేఖర శర్మ మరియు కొత్తగూడెం డీఈవో ఎం వెంకటేశ్వర చారి మరియు ఐ టి డి ఏ పి ఓ అధికారులకు డీఎస్సీ 2008 అభ్యర్థుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యోగ నియామక పత్రాలు పొందుటలో సహకరించిన అన్ని ఉపాధ్యాయ సంఘాలకు సైతం కృతజ్ఞతలు తెలిపారు .భవిష్యత్తులో మేము పొందిన ఉద్యోగాలను సర్వీస్తో కూడిన రెగ్యులర్ కొరకు మా పోరాటం కొనసాగిస్తామన్నారు. నియామక పత్రాలను పొందిన అభ్యర్థుల అందరకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# 64 కేజీల గంజాయి పట్టివేత

## టాటా సఫారీ స్వాధీనం - ఒక వ్యక్తి అరెస్ట్

**మణుగూరు ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** ఆంధ్ర-ఒరిస్సా సరిహద్దు అటవీ ప్రాంతం నుంచి బెంగళూరు కు టాటా సఫారీ కారులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని బుధవారం ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఆంధ్ర-ఒరిస్సా బోర్డర్ నుంచి బెంగళూరు కు గంజాయి అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారం మేరకు, కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్, మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ టీమ్స్ మణుగూరు లోని రథంగుట్ట అర్బన్ పార్క్ వద్ద తనిఖీలు చేపట్టారు. అనుమానంగా వచ్చినటువంటి టాటా సఫారీ కారును తనిఖీ నిర్వహించగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. గంజాయిని తూకం వేయగా 64 కేజీలుగా ఉన్నట్లు ఎక్సైజ్ పోలీసులు నిర్ధారించారు. గంజాయి తో పాటు టాటా సఫారీ వాహనాన్ని, ఒక మొబైల్ ఫోన్ను స్వాధీన పరచుకుని, ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు. స్వాధీన పరచుకున్న వాటి విలువ కలిపి రూ. 19.10 లక్షలు గా ఉంటుందని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపర్డెంట్ కరమ్ చంద్ తెలిపారు

# కేంద్ర బడ్జెట్ కార్పోరేట్ శక్తుల అనుకూల బడ్జెట్

- ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్ ను వ్యతిరేకించండి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్



**ములకలపల్లి ఫిబ్రవరి 19 నవభూమి:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను వ్యతిరేకించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కేంద్ర బడ్జెట్ పై వామ పక్ష పార్టీల పిలుపులో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో రహదారిపై ప్లకార్డులతో నిరసన తెలియజేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నవరపు కనకయ్య హాజరై మాట్లాడారు. దేశంలో బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలు చేస్తూ కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను ఊడిగం చేస్తుందని ఆరోపించారు. కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్య,వైద్య రంగాలకు వ్యవసాయ ఉత్పత్తులకు మొండి చేయి చూపిందని అన్నారు. ఈ బడ్జెట్ దేశ ప్రజలకు ఉపయోగపడే బడ్జెట్ లా లేదని కార్పొరేట్ దారులకు అనుకూలంగా కష్టజీవులకు వ్యతిరేకంగా ఉందని అన్నారు. పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సు చార్జీలను రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి దేశ ప్రజలకు ఆహార భద్రతను పెంచాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింపజేసి గ్రామీణ ఉపాధి పనికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ మాసు లైన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నూఫా భాస్కర్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగాల సంస్థలను ఆస్తులను ప్రైవేటీకరణ చేయడం ఆపాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ మహిళ శిశు సంక్షేమనికి బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,సిపిఐ మండల కార్యదర్శి ఎస్కె యూసుఫ్, నరాటి రమేష్, నిమ్మల మధు, నకిరేకంటి నాగేశ్వరరావు, గోపగాని లక్ష్మీ నరసయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, తేజవత్ జగ్గు, వీరు, ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ పద్దుల్లో మార్పులు చేయాలి

- చర్ల లో వామపక్షాలు నిరసన

**చర్ల ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో జరిగిన వామపక్షాల నిరసన కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. సామాన్యులు, రైతులు, కార్మికులు, అర్హకులకు వ్యతిరేకంగా బడ్జెట్ను రూపొందించారని మండిపడ్డారు.దేశంలో 200 మంది శత కోటీశ్వరులపై 4 శాతం సంపద పన్ను ప్రవేశ పెట్టాలని, కార్పోరేట్ పన్ను పెంచాలి చెప్పారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దత్తు ధరకు హామీ కల్పించాలని,భీమా రంగంలో100 శాతం ఎఫ్డిఐ ఉపసంహరించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వారికి అప్పగించటం దేశానికి మంచిది కాదని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి హామి పథకం 50 శాతం నిధులు కేటాయింపులు పెంచి పట్టణాలకు కూడా వర్తింప చేయాలని, ఆరోగ్య, విద్యారంగాలకు జిడిపిలో 3 శాతం చొప్పున కేటాయించాలు చేయాలనీ, ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆహార సబ్సిడీ పెంచాలన్నారు.ఎస్సి, ఎసిటి రంగాలకు, మహిళా, శిశు సంక్షేమానికి కేటాయింపులు పెంచాలని, స్కీం వర్కర్ల గౌరవ వేతనంలో కేంద్రం వాటాను పెంచాలని రాష్ట్రాలకు నిధులు పెంచాలని, పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సులు, సర్ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం



బడ్జెట్లో మార్పులు తీసుకొచ్చి నూతన పద్దులను ప్రవేశపెట్టాలని, లేదంటే వామపక్షాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, మండల కార్యదర్శి నూప పోతయ్య, ఉప్పులూరి నాగరాజు, తోట శ్రీనివాస్, చల్ల లక్ష్మీనారాయణ, మడకం శ్రీను, ఎర్రం వెంకటేశ్వరరావు, కనితి శ్రీను, పోడియం సీతయ్య, నాగేశ్వరరావు, నరసింహారావు, తేజ, సిపిఎం మండల కార్యదర్శి మచ్చా రామారావు, బాలాజీ, సమ్మక్క, భద్రకేళి, రమేష్, శ్యామ్, వెంకటేశ్వర్లు, వర్మ, మాస్ లైన్ నాయకులు దాసరి సాయన్న, చుక్కయ్య, సుజాత, సరళ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక బడ్జెట్‌కు నిరసనగా వామపక్షాల ఆందోళన

- కేంద్రంపై వామపక్ష నాయకుల ఫైర్



**భద్రాచలం ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ సిపిఎం, సిపిఐ, ప్రజాపంథా మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణం అంబేద్కర్ సెంటర్లోని అమరవీరుల స్థూపాల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరు వెంకటేశ్వర్లు, ప్రజా పందా జిల్లా నాయకులు కెచ్చల కల్పన లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కార్మికులు, రైతాంగం ,పేదల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. కార్మికుల చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకువచ్చిందని ఆ కోడ్ లనురద్దు చేసే ప్రస్తావన బడ్జెట్లో లేకపోవడం దారుణమని అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టం కు నిధులు కోత విధించిందని అనేక సంవత్సరాలుగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని పోరాడుతున్నప్పటికీ ఈ బడ్జెట్ లో ఆ ప్రస్తావనే లేదని అన్నారు. దేశమంటే మట్టికాదో ఈ దేశమంటే మనసులో అని పార్లమెంటులో ప్రస్తావించిన నిర్మల సీతారామన్ కు బిజెపి కి ఈ దేశంలోని సామాన్య ప్రజలు మనుషులు కాదని కార్పోరేట్లో మాత్రమే వారి దృష్టిలో మనుషులని అందుకే కార్పొరేట్ ల కోసం 10 లక్షల కోట్ల రూపాయలు రాయితీలు కల్పించారని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఒక్క రూపాయి కూడా నిధులు ప్రకటించలేదని తెలంగాణలో గెలిచిన 8 మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు గుడ్డి గుర్రం పళ్ళు తోముతున్నారా అని ప్రశ్నించారు. నిధులు రాబట్టటంలో బిజెపి ఎంపీలు మంత్రులు, వైఫల్యం చెందారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పార్టీ సీనియర్ నాయకులు జివిఎస్ శంకర్రావు, బిబిజి తిలక్ పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, సిపిఐ నాయకులు మా రెడ్డి శివాజీ సాధన పల్లి సతీష్ కుమార్, ప్రజా పందా మాస్ లైన్ నాయకులు శివకుమార్, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు యు జ్యోతి, ఎన్ నాగరాజు,డి రాఘవయ్య, కే శ్రీనివాస్, భూపేంద్ర, అజయ్ కుమార్, ఎన్ వి ఎస్ నారాయణ, ఏ రత్నం, జి రాధా తదితరులు పాల్గొన్నారు.